రేషన్ వినియోగదారుల ఉత్కంఠతకు తెర

విశాలాంధ్ర-పులివెందుల: రేషన్ వినియోగదారులలో నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది. యథావిధిగా బియ్యం పంపిణీ చేయడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఒకటో తేదీ నుంచి వాహనాల ద్వారా ఇంటింటికి బియ్యం అంజేస్తున్నారు. ఇటీవల కాలంలో 300యూనిట్ల కరెంటు బిల్లు దాటినా, వెయ్యి చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇళ్లు ఉన్నా, లేదా 10ఎకరాలకు మించి పొలం ఉన్నా అటువంటి వారిని గుర్తించి పింఛను, రేషన్‌కార్డులకు అనర్హత కింద నోటీసులు జారీ చేశారు. వారందరూ 15రోజుల లోపు సంజాయిషీ ఇవ్వాల్సిందిగా నోటీసులలో వెల్లడించారు. దీంతో నోటీసులు అందుకున్న వారందరూ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఇదే విషయాన్ని పలు పత్రికలు పతాక శీర్షికన వార్తలు ప్రచురిచాయి. విపక్షాలు ఓ అడుగు ముందుకేసి పింఛన్లను, రేషన్‌కార్డులను తొలగించడం అన్యాయమంటూ విమర్శనాస్త్రాలను సంధించారు. ఆరునెలలకొకసారి వెరిఫికేషన్ ఉంటుందని, అందులో అనర్హత ఉంటే చర్యలు తీసుకుంటామని, అంతకు మించి ఏ ఒక్కరి పింఛన్‌కానీ రేషన్‌కార్డుకానీ తొలగించే ప్రసక్తే ఉండదని ముఖ్యమంత్రి జగన్ కుండబద్దలుకొట్టినట్లు చెప్పడంతో వినియోగదారులకు ఊరట లభించింది. విపక్షాల విమర్శలకు ఫుల్‌స్టాప్ పడింది. నోటీసులు అందుకున్న వారికి జనవరి ఒకటో తేదీనా పెంచిన పింఛన్ సొమ్ము అందజేయడంతో పాటు బియ్యం కూడా పంపిణీ చేయడంతో వినియోగదారులకు కాస్త ఉపశమనం లభించింది.

స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ నిరసన దీక్షలు

విశాలాంధ్ర-కడప రూరల్ : గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న స్వచ్ఛభారత్ మిషన్ లోని జగనన్న క్లాప్ మిత్రులకు పెండింగ్‌లో ఉన్న పది నెలలుగా వేతనాలు తక్షణం విడుదల చేయాలని బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టారు. దీక్షలను ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యకర్తలు జి.వేణుగోపాల్, ఎల్.నాగ సుబ్బారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ క్రింద కార్మికుల వేతనాల కోసం విడుదల చేసే నిధులను పది నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా దారి మళ్లించి నిర్లక్ష్యం చేయడం కార్మికులను అప్పుల ఊబిలోకి నెట్టివేయడం తగదన్నారు. పిల్లల చదువులకు, కుటుంబ పోషణకు, ఆసుపత్రులకు కష్టతరమవు తున్నదన్నారు. ఈ దీక్షల్లో స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు కే.సి.బాదుల్లా జిల్లా కార్యదర్శి జే హనుమంతు కార్మికులు చంద్రబాబు నిత్య పూజ మేరీ అంకాలమ్మతో పాటు 40 మంది కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరావు, ఇమ్మానియేల్ సహాయ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు లాజరు, శ్రీను కొండయ్య, సుధాకర్ యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1ని వెనక్కు తీసుకోవాలి :కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యతంగా పోరాటాలు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, దానిని అణిచివేయాలని చూడడం సరైన చర్య కాదన్నారు. ఎన్నికలు ఒక సంవత్సరంలో ఉన్న సందర్భంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజల వద్దకు వెళ్లాలనుకుంటాయని, కానీ దానిని సహించలేక రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యకు ఒడిగట్టిందన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేస్తున్నారని, ఎక్కడ ఇటువంటి ఆంక్షలు లేవని కేవలం ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఇటువంటి ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ పార్టీ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలతో మమేకం కావాలనుకోవడం పరిపాటి అన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి తన తప్పును తెలుసుకొని వెంటనే జీవో నెంబర్ వన్ వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళబాబు, బీసీ సెల్ జిల్లా చైర్మన్ కులయప్ప, నగర ఉపాధ్యక్షుడు మధురెడ్డి, సూర్యుడు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

భవితలో బ్రైలీ లూయిస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె భవితా కేంద్రంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంతోమంది అంధ వికలాంగులను విద్యావేత్తలుగా శాస్త్రవేత్తలుగా చిత్రకారులుగా అనేక రంగాల్లో బ్రెయిలీ లిపితో అగ్ర భాగాన నిలిచేటట్లు చేసిన మహోన్నత వ్యక్తి లూయిస్ బ్రెయిలీ.అన్నారు. ఆయన జయంతి వేడుకలు భవిత దివ్యాంగుల కేంద్రంలో నిర్వహించడం గొప్ప విషయన్నారు. ఆరు చుక్కల బ్రెయిలీ లిపిని కనుగొన్న శాస్త్రవేత్త లూయిస్ బ్రెయిలీ. ఆయన కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుందన్నారు. బ్రెయిలీ లిపి కనుగొన్న తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చిందన్నారు. ఆయన గొప్పతనాన్ని గుర్తించి ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు కరెన్సీ విద్యాసంస్థలకు పట్టణాలకు ఆయన పేర్లు పెట్టుకుంటున్నాయని, మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డు కాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా బ్రైలీ లిపిని రూపొందించిన ఘనత బ్రెయిలీకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా భవిత విద్యార్థులందరికీ కూడా స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఐదు మంది దివ్యాంగ చిన్నారులకు కొత్తగా పెన్షన్లను మంజూరు చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ వీరారెడ్డి, జెడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి ఐఆర్‌టిలు యశోద రామంజులరెడ్డి, ఫీషియోథెరపిస్టు ఆనంద, సీఆర్పీలు ప్రకాష్ రెడ్డి , నాగరాణి , కళ్యాణి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు

విశాలాంధ్ర-కొండాపురం: అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ 24వ జయంతి సంధర్భంగా స్థానిక నాన్ భవిత సెంటర్ నందు మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6చుక్కల లిపి ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అని కొనిఆడారు. నేటి సమాజంలో అంధుల టెక్నాలజీ ఉపయోగించి అన్ని రంగాల్లో రాణించడం ఆనందం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శివభరత్ రెడ్డి పాల్గొన్నారు.

బాలుడిని రక్షించిన ఫారెస్టు సిబ్బంది

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా అటవీ అధికారి సందీప్ రెడ్డి వారి ఆదేశాల మేరకు రేంజ్ ఆఫీసర్ పోరుమామిళ్ల వారి ఆధ్వర్యంలో టేకూరుపేట బీట్ పరిధి బుచ్చంపల్లి గ్రామం కవలకుంట్ల రిజర్వు అడవిలో తండ్రి వెంట పశువులను కాసేందుకు వెళ్లి అడవిలో తప్పిపోయాడు. సమాచారం అందుకున్న పోరుమామిళ్ల రేంజ్ మొబైల్ పార్టీ ఎఫ్‌బీఓ కృష్ణయ్య వారి సిబ్బంది రాత్రి నుండి అడవిలో గాలింపు చర్యలు చేపట్టి బుధవారం ఉదయం 7గంటల సమయంలో సుమారు 10 కిలోమీటర్లు లోపల ఉన్న బాలుడిని కాపాడారు. అటవీ ప్రాంతంలో తప్పిపోయిన బాలుడిని అటవీ సిబ్బంది రాత్రి నుండి గ్రామస్తులు సహాయంతో గాలింపు చేపట్టి సుమారు 10కిమీ దూరంలో బాలున్ని సురక్షితంగా కాపాడినారు. సహకరించిన అటవీ సిబ్బందికి గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సెక్షన్ ఆఫీసర్ కృష్ణ, ప్రొటెక్షన్ వాచర్లు వంశీ, గురయ్యా, లక్షుమయ్యా, రమణయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

విశాలాంధ్ర - కమలాపురం : కుప్పంలో చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఈ నియంత పాలన ఎన్నో రోజులు సాగ దదని జగన్‌ను ప్రజలు చెంప చెల్లుమనిపించే రోజులు దగ్గరలో పడ్డాయని కడప జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం మెత్తారు. స్థానిక రైల్వే గేట్ సమీపంలో టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడ ుతూ రాష్ట్రం ఏమైనా నీ జాగీరా జగన్ రెడ్డి! ఏపీలో ఏమైనా ఎమర్జెన్సీ విధించావా? కుప్పంపై ఏకంగా అప్రకటిత యుదమే ప్రకటించారు. వైసీపీ పోలీసులు. బ్రిటీష్ చట్టానికి బూజు దులిపి అర్ధరాత్రి జీవో ఇస్తావు. తెల్లారేసరికి ఉల్లంఘిస్తావు. చట్టం మీ ఎదుగూరి సంధింటికి ఎదురింటి చుట్టమా? ప్రతిపక్షనేత చంద్రబాబు తన నియోజక వర్గంలో పర్యటించేందుకు నీ ఆంక్షలేంటి? నీ కుతంత్రాలన్నీ కుప్పంలో ప్రయోగిస్తున్నావు. చంద్రబాబు ప్రచార రథం స్వాధీనం చేసుకున్నావు. కార్యకర్తల్ని కొట్టిస్తున్నావు. నాయకుల్ని నిర్బంధించావు. ఎన్ని అరాచకాలకు పాల్ప డినా ప్రజావ్యతిరేకత తగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, మండ ల కన్వీనర్ రాఘవరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, ఐటీడీపి నరసింహ టీసీ నాయకుడు శీను, ఎస్సీ నాయకులు ప్రవీణ్, మెరిన్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, బాల రెడ్డయ్య పాల్గొన్నారు.

పేద ప్రజల రాజ్యాధికారం ఎంఎస్‌పీతోనే సాధ్యం

ఆవిర్భావ సభలో ఎమ్మెస్పీ నాయకులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మాజీ ఉప ప్రధాని జగజీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయుల యొక్క కలలుగన్న రాజ్యాధికారం రావాలంటే కేవలం అది ఎంఎస్‌పీతోనే సాధ్యమవుతుందని ఎమ్‌ఎస్పీ కడప జిల్లా నాయకులు శివయ్య, మాతయ్య, చిన్న సుబ్బయ్య యాదవులు అభిప్రాయపడ్డారు. ఎంఎస్‌పీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని జగజీవన్ రామ్ సర్కిల్ నందు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ చేసి, పేదలకు ఆహార ప్యాకెట్లు పంచి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా శివయ్య,మాతయ్య, చిన్న సుబ్బ యాదవులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో మందకృష్ణ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అనేక విజయాలు అందించిన ఘనత ఉందని మందకృష్ణ మాదిగ కేవలం రిజర్వేషన్ కోసమే కాకుండా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మహాజన సోషలిస్టు పార్టీని స్థాపించి పేద ప్రజల అణగారిన వర్గాల కోసం, వారికి రాజ్యాధికారం దిశగా రెండు తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికల్లో కూడా పోటీ చేయాలని మంద కృష్ణ దిశ నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. అనాథ పిల్లల కోసం ఫిబ్రవరి నేలలో కర్ణాటకలో లక్షలాది మందితో ఏర్పాటు చేయనున్నట్లు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనాథ పిల్లల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ ఉన్న కేటాయించి వారికి ఒక వెలుగును భవిష్యత్తును చూపించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేంద్ర, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు డి. మాతయ్య, నగర అధ్యక్షుడు ప్రసాద్, ఆరీఫుల్లా, పుల్లయ్య, రాజు, ప్రవీణ్ తదురులు పాల్గొన్నారు.

సమస్యలు ఆలకిస్తూ..భరోసా కల్పిస్తూ సాగిన కార్యక్రమం

రాష్ట్రానికి 'ఇదేం ఖర్మ' సి.భూపేష్ -ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యక్రమం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామ పంచాయతీ పాత, కొత్త గోపులాపురం గ్రామాల్లో బుధవారం తెదేపా ఆధ్వర్యంలో రాష్ట్రానికి 'ఇదేం ఖర్మ' కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వారిలో చైతన్యం తెచ్చే ప్రయత్నం గట్టిగా చేశారు. ప్రతి గడప వద్దకు వెళ్లి పార్టీ ప్రచురించిన ప్రశ్నావళి పత్రాన్ని అందజేసి వారి నుండి సమాధానాలు సేకరించారు. ప్రజల అభిప్రాయాలను పత్రంలో పొందుపరిచారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి అంశాలతో పాటు నియోజకవర్గంలో కొరవడిన అభివృద్ధిపై కూడా వారు ప్రజలలోఅవగాహన కల్పించారు. భవిష్యత్ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని భూపేష్ విశదీకరించారు. ధరల స్థిరీకరణ పేరుతో కర్షకులను దగా చేయడంతో పాటు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతులపై భారం మోపారని మండిపడ్డారు. జనవరి 27న యువ నేత నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయడం ద్వారా టీడీపీ గెలుపుకు బాటలు వేయాలని భూపేష్ పిలుపునిచ్చారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న తెదేపా నాయకులకు బాణాసంచా పేలుళ్ల, డప్పు వాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పలువురు దుశ్శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. మరికొందరు అల్పాహారం, తేనేటి విందు ఏర్పాటు చేశారు. భూపేష్ పర్యటన ఆద్యంతం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తెదేపా అధికారంలోకి రాగానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భరోసా కల్పిస్తూ సాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు మాలేపాడు మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపురెడ్డితో పాటు సుధాకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు, ఎరికలయ్య, రామచంద్రారెడ్డి, రామాంజనేయులు యాదవ్, సుధాకర్‌యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, పెంచల్‌రెడ్డి, రాఘవరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, మేకల బాలయ్య, పల్లె శ్యాంబుడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషాలు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పలు జిల్లా పర్యటనలు చేస్తున్న సందర్భంగా ప్రజలు చంద్రబాబును చూడాలని, ఆయన ప్రసంగాలు వినాలని టీడీపీపై అభిమానంతో ఉత్సాహంగా స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి ఆ సభలను రోడ్ షో లను పూర్తిగా విజయవంతం చేస్తున్నారని కానీ ఆ పార్టీ నాయకులు ఎక్కడ సభలు ఏర్పాటు చేసిన బలవంతంగా డ్వాక్రా మహిళలను, అంగన్వాడి ఆయాలను, ఆనిమేటర్లను ఆశ వర్కర్లను వాలంటీర్లతో బెదిరించి బలవంతంగా తీసుకొచ్చినప్పటికీ నాయకులు ప్రసంగించే లోపలే వారంతా వెళ్ళిపోయి ఆ పార్టీ సభలో వెలవెలపోతున్నాయని దీనిని జీర్ణించుకోలేని ఈ ప్రభుత్వం టీడీపీకి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకపోతోందన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రతిపక్షాలు చేసే సూచనలు సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, గండి నారాయణ యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, మాజీ ఉప మండల అధ్యక్షుడు లోమడ వాసుదేవ రెడ్డి, ఐటీడీపి నరసింహ పాల్గొన్నారు.

గృహ నిర్మాణంపై సమీక్ష

విశాలాంధ్ర-లింగాల: స్థానిక మండల పరిషత్ కార్యాలంలో బుధవారం ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి గృహ నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న గృహ నిర్మాణం కార్యక్రమం చేపట్టిందన్నారు. నిరుపేదలందరికీ సొంతిళ్లు సమకూర్చాలన్న ఉద్దేశంతో అర్హులకు జగనన్న గృహాలు మంజూరు చేశారన్నారు. అయితే వాటిని త్వరితగతిన పూర్తి చేయడంలో విఫలమవుతున్నారన్నారు. జగనన్న కాలనీలు అలాగే వ్యక్తిగతంగా సొంతంగా నిర్మించుకున్న నిర్మాణాలు అన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గృహ నిర్మాణం వేగవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, వైసీపీ నాయకులు బాబురెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత బ్రెయిలీ లూయిః సీఐ



విశాలాంధ్ర -పులివెందుల టౌన్: దివ్యాంగులకు బ్రెయిలీ లూయిా స్ఫూర్తి ప్రదాత అని అర్బన్ సీఐ రాజు పేర్కొన్నారు. స్థానిక భవితా కేంద్రంలో బుధవారం బ్రెయిలీ లూయిా బుధవారం లూయిా 214 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజు మాట్లాడుతూ రెండు కళు లేకపోయినప్పటికీ అచంచలమైన ఆత్మవిశ్వాసంతో అంకితభావంతో, కఠోరమైన వజ్ర సంకల్పంతో అవిరళ కృషి చేసి, రెండు శతాబ్దాల క్రితమే ఆరు చుక్కలతో కూడిన బ్రెయిలీ లిపిని రూపొందించి ప్రపంచ వ్యాప్తంగాఅంధులకు మార్గదర్శకులుగా నిలిచారన్నారు. దివ్యాంగుల చరిత్రలో లూయిా చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భవిత స్కూలు రిసోర్స్ టీచర్లు ప్రకాశమ్మ, స్వాతి, కేర్ టేకర్ అరుణ, మానవతా సంస్థ అధ్యక్షులు డివి కొండారెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ సదాశివరెడ్డి, ఏఎస్ఐ స్వామి , పెన్షనర్ల సంఘం నాయకులు మునిరెడ్డి, బండి శివరామిరెడ్డి, నారాయణస్వామి, బండి హరిచంద్ర రెడ్డి, లింగాల అన్నవరం గంగాధర రెడ్డి, లైబ్రేరియన్ కృష్ణ కిషోర్ రెడ్డి, లింగాల బాలచెన్నారెడ్డి, దివ్యాంగులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చీకటి జీఓ 1 ని తక్షణమే రద్దు చేయాలి

రోడ్లపై జనంకు జగన్ భయపడుతున్నాడు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రజాగ్రహంతో రోడ్లపైకి వస్తున్న జనానికి జగన్ బెంబేలెత్తిపోతున్నాడని, ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతుకలను అణచివేసే విధంగా జారీ చేసిన నెంబర్ 1ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కడప ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం, టిడిపి, కాంగ్రెస్, ఆర్‌సిపి, జనసేన, బిఎస్‌పి, లోక్‌సత్తా, ఆమ్ ఆద్మీ, ఆర్.ఎస్.పి, సిపిఐ ఎమ్-యల్ లిబరేషన్, న్యూ డెమోక్రసీ తదితర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సీఎం జగన్ డౌన్ డౌన్, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్ డౌన్ డౌన్.. జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చీకటి జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి నేత శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎన్.వెంకటశివ, సీపీఎం చంద్రశేఖర్, ఆర్‌సిపి నేత రవిశంకర్ రెడ్డి, కాంగ్రెస్ నేత సత్తార్, టిడిపి నాయకులు అమీర్‌బాబు, హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, శివకొండారెడ్డిలు దుయ్యబట్టారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో 1861లో చేసిన పోలీస్ చట్టంలోనీ నిబంధనలను ఇప్పుడు వర్తింప చేస్తూ అలాంటి ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ బాధితులు, ప్రతిపక్షాలు రోడ్లపైకి వస్తుండడంతో అధికారపక్షంలో అభద్రతాభావం పెరిగిందని, జనంకు సీఎం జగన్ భయపడుతూ ఎమర్జెన్సీ తరహా పాలన కొనసాగిస్తుండటం దారుణమన్నారు. ఆరంభంలోనే ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు, మీడియా బయటపెడుతున్నాయనే కక్ష్యతో జీవో నెం.2430 తెచ్చిన జగన్ ఇప్పుడు ఏకంగా ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.1 తెచ్చారని మండిపడ్డారు. ఇప్పటికే ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆగ్రహానికి ప్రభుత్వం గురైందని వారందరిని అనేక ఇబ్బందులకు గురి చేస్తు దుర్మార్గంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రజలు, పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయకూడదు..తప్పుల్ని ఎత్తి చూపకూడదు.. అనడం ప్రజాస్వామ్యాన్ని హరించడమేనన్నారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి నిర్వహించిన సభలు, సమావేశాలకు, పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే జగన్‌రెడ్డి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టేవాడా?.. నిలదీశారు. తక్షణమే చీకటి జీవోను ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజాగ్రహానికి ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఐ నాగ సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం సిపిఎం నారాయణ, రామ్మోహన్, దస్తగిరిరెడ్డి, బిఎస్‌పి గుర్రప్ప, లోక్ సత్తా శ్రీకృష్ణ,ఆర్.ఎస్.పి సుబ్బరాయుడు, లిబరేషన్ నాయకులు రమణయ్య, ఆప్ నేత శ్రీనివాసులు, ఆర్‌సిపి మగ్బుల్, శంకర్, జనసేన గౌస్, టిడిపి నాయకులు వికాస్ హరి, జిలాని, శివరాం, సుబ్బయ్య సిపిఐ మద్దిలేటి, మనోహర్ రెడ్డి,మల్లికార్జున,భాగ్యలక్ష్మీ, బ్రహ్మం, సుబ్బరాయుడు, లింగన్న, నాగరాజు, భద్రయ్య హేతువాద సంఘం నాయకుడు సిఆర్‌వి ప్రసాద్, అన్వేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష16లు విరాళం

విశాలాంధ్ర- వేంపల్లె: గండిక్షేత్రంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం వాస్తవ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు తమ్మినేని చిన్నప్ప తన తల్లి దండ్రులు ముత్యాలమ్మ, కంబన్న జ్ఞాపకార్థం నిత్యాన్నదాన పథకానికి రూజ1,00116లు విరాళం అందజేసినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.

ఫ్యాప్టో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఫ్యాప్టో కడప జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం సాయంత్రం కడప పట్టణంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో రూటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఇక్బాల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా మాదన విజయ కుమార్ (యుటిఎఫ్), సెక్రటరీ జనరల్ గా షేక్ మహమ్మద్ ఇర్షాద్ (రూటా), కో చైర్మన్ గా జె.రామచంద్ర బాబు(బిటిఏ), డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎస్.భాస్కర్ రెడ్డి (ఏపీటీఎఫ 257), ఆర్ అబ్దుల్లా (ఏపీటీఎఫ్ 1938), వి.వంశీకృష్ణ(హెచ్ఎంఏ) ట్రెజరర్‌గా జి.చెన్నకేశవరెడ్డి (ఎస్టియూ)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో)ఏర్పాటై కొనసాగుతున్నది. ఫ్యాప్టోను జిల్లాలకు విస్తరించేందుకు మంగళవారం రాష్ట్ర కమిటీ కడప జిల్లాలో ఎన్నికను నిర్వహించింది. ఎన్నికైన ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మాదన విజయకుమార్, సెక్రటరీ జనరల్ షేక్ మహమ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం-2020 అమలు పేరుతో, పాఠశాలలను విలీనం చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములను చేసే వివిధ కార్యక్రమాలను రద్దు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న అన్ని రకాల బకాయిలను తక్షణమే చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.

కమలాపురం పశువుల సంతకు విశిష్ట స్పందన

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మార్కెట్ యాడ్ నందు ప్రతి బుధవారం పశువుల సంత ఏర్పాటు విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో కమలాపురం పశువుల సంతకు విశిష్ట స్పందన లభిస్తుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌సి పుల్లారెడ్డి తెలిపారు. కమలాపురం నియోజకవర్గం శాసనసభ్యులు పి. రవి రెడ్డి ఆదేశాల మేరకు పశువుల సంతను మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. తెల్లవారుజామునే సంతకు వివిధ గ్రామాల నుండి పశువుల యజమానులు విక్రయ అవిక్రియలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మర్రి సుబ్బన్న విక్రయ అవిక్రేదారులు పాల్గొన్నారు.

బీసీల బలోపేతానికి కృషి చేయాలి:టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మేకల బాబు అధ్యక్షతన పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టిడిపి కడప జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించెందుకు టిడిపి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. బీసీల బలోపేతానికి పాటుపడాలని కోరారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పెండింగ్‌లో ఉన్న కమిటీలన్నీ 10వ తేదీ లోపల పూర్తి చేయాలని నిర్ణయించారు. నిర్ణీత సమయంలో నియోజకవర్గాల ఇన్చార్జిలతో మాట్లాడి త్వరగా 10వతేదీ లోపల కమిటీలు పూర్తి చేయాలని పార్టీ బలోపేతానికి కృషిచేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి అయ్యేంతవరకు కష్టపడి పని చేయాలన్నారు. పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ వికాస్ హరి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జంగం సాధికార సమితి కన్వీనర్ కొండపల్లి ఉమాకాంత్, రాష్ట్ర బీసీ బెస్త సాధికార సమితి కన్వీనర్ రాంప్రసాద్, స్టేట్ కన్వీనర్ నరసింహులు, రాష్ట్ర నాయకులు, స్టేట్ కోఆర్డినేటర్ లు, రాష్ట్ర కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకలు మందకృష్ణ మాదిగ ప్రవేశపెట్టిన మహాజన సోషలిస్ట్ పార్టీని స్థాపించి 10సంవత్సరాలు కావడంతో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకులతో కలిసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సంజీవ్ మాదిగ, చెన్నయ్య మాదిగలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ ఎమ్మార్పీఎస్ పార్టీ అన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకలు నారాయణ మాదిగ, కృష్ణ మాదిగ, ఓబయ్య మాదిగ, రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎంఈఎఫ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్వాతిసాయి, నిజాముద్దీన్‌లకు బుధవారం ఘన సన్మానం లభించింది. ఆశాడే సమర్థవంతంగా నిర్వహించడంలో సూపర్‌వైజర్లు వెంటకలక్ష్మమ్మ, రమణమ్మ, ఏఎన్ఎమ్ నాగమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆశా దినోత్సవం రోజున వైద్యసిబ్బంది అందించిన సహకారం మరువలేనిదన్నారు. ముమ్ముందు సూపర్‌వైజర్లు, ఏఎన్ఎమ్ నాగమ్మ సేవలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని వెల్లడించారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

బస్సు సౌకర్యం కల్పించాలని ఓఎస్డీకి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: తమ మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఆ మేరకు సింహాద్రిపురం మండలంలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఓఎస్డీకి కసనూరు గ్రామస్థుల తరుపున శివప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు వినతిపత్రం అందజేశారు. గ్రామస్థుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. సింహాద్రిపురం కసనూరు గ్రామంతో పాటు మరికొన్ని గ్రామాల విద్యార్థులు పులివెందుల పట్టణంలో డిగ్రీ, ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్నారు. పాఠశాల, కళాశాల సమయానికి బస్సు సౌకర్యం లేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర గ్రామాలకు వెళ్లి పులివెందులకు రాకపోకలు సాగించాల్సిరావడంతో వ్యయప్రయాసాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 8 లేదా 8.30గంటల ప్రాంతంలో సింహాద్రిపురం నుంచి కసనూరు అటు నుంచి అగ్రహారం మీదుగా పులివెందులకు అలాగే సాయంత్రంవేళ పులివెందుల నుంచి అగ్రహారం మీదుగా కసనూరు అటు నుంచి సింహాద్రిపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు ఊరట కలుగుతుంది. ఈ క్రమంలో బస్సు సర్వీసులు నడపాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగులకు మద్దతుగా ఆర్టీపీపీలో నిరసన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) బుధవారం మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగులకు మద్దతుగా జేపీసీ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రధాన ద్వారం ఎదుట గంటపాటు నిరసన కార్యక్రమం జరిగింది. విద్యుత్ ఉద్యోగులు మరియు ఇంజనీర్ల జాతీయ కమిటీకి మద్దతుగా ఇక్కడి జేపీసీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల జేపీసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలన్న డిమాండ్‌కు ఇంజనీర్ల జాతీయ కమిటీ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో తాము కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘీభావంగా నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. పరస్పర సహకారంతో విద్యుత్ సంఘాల్లోని కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉమ్మడి ఉద్యమం అనివార్యమని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

9 నెలలలోపు పిల్లలకు వ్యాక్సిన్:డిఎంహెచ్ఓ

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : పుట్టిన 6 వారాలకు ఒకసారి, 14 వారాలకు 9 నెలలకు ఒకసారి ఫ్రాక్షన్ ఇనాక్టివేటెడ్ పోలియో వ్యాక్సిన్ ప్రాథమిక దశలో చింతకోమదిన్నెలో ప్రవేశ పెట్టడం చాలా గర్వకారణంగా ఉందని డిఎంహెచ్ఓ నాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చిన్నపిల్లల్లో పోలియో వ్యాధి వివిధ రూపాంతరాల్లో వ్యాప్తి చెందకుండా కాపాడుతుందని తల్లిదండ్రులు పిల్లలకు వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన కోరారు. బుధవారం సికెదిన్నే పీహెచ్సి పరిధిలో దాదాపు 20 మంది పైన చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయించారు. దేశంలోనే మొట్టమొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అందునా కడప జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ ఉమామహేశ్వర్, డిఐఓ మల్లేశ్వరి, స్థానిక పీహెచ్సి డాక్టర్స్ రాఘవేందర్ రెడ్డి, సునీత, సూపర్‌వైజర్స్ మోహన్ రెడ్డి, షణ్ముగం, సుకుమారు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను అణగతొక్కెందుకే ప్రభుత్వం కుట్ర:టిడిపి

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రజాస్వామ్యంలో వివిధ రాజకీయ ప్రతిపక్ష పార్టీలు అధికారములోకి రావాలంటే ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు వివిధ రాజకీయ పార్టీలు సభల ద్వారా ప్రచారం చేసే హక్కు రాజ్యాంగ, ఎలక్షన్ కమిషన్ కల్పించిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని మరియు చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న జనాన్ని చూసి ప్రభుత్వానికి చెమటలు పడుతున్నాయని అన్నారు. ఇది ప్రజా స్వామ్య దేశమని గుర్తు తెచ్చుకొని ప్రభుత్వం మెలగాలని కోరారు. ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కుప్పం మల్లి ఖార్జున, నగర్ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదిండ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

దిగువపల్లెలో ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - వల్లూరు : రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. టిడిపి పార్టీ పిలుపు మేరకు వల్లూరు మండలంలోని దిగువపల్లెలో పల్లె గ్రామంలో నియోజకవర్గ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి.రాఘవరెడ్డి, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి, మోహన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పుల్లారెడ్డి, సదాశివారెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, శివారెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కాశినాయన : ఫ్యామిలీ ఫిజీషియన్ వద్ద మాను సెక్రటేరియట్ లో నందు 104మెడికల్ ఆఫీసర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 52మందికి వైద్యపరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. దీర్ఘకాలిక జబ్బులు వున్నవారిని, ఆరోగ్యశ్రీ చికిత్స పొందిన వారి వివరాలు నమోదు చేసుకున్నట్లు సచివాలయం ఏ యన్ యమ్ మెహరున్నిశ తెలిపారు. 5 మంది గర్భిణీ స్త్రీలు, నలుగురు బాలింత లు,4రు చిన్నపిల్లలతో పాటు షుగర్, బీపి, ఆస్తమా, గ్యాస్ ట్రబుల్, జలుబు, జ్వరంవున్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. తర్వాత గ్రామం లోని అంగన్వాడీ కేంద్రా న్ని సందర్శించి చిన్న పిల్లలకు పోషకాహారం ఎలా అందుతున్నది పరిశీలించారు.పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. దీర్ఘకాలిక జబ్బులు వున్నవారిని వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించటం, వారికి అవసరం అయినమందులు అందజేశారు. సచివాలయం ఏయన్‌యమ్, అబ్సర్వర్, సి హెచ్ ఓ, వాలంటీర్స్ ఈకార్యక్రమం లో అందే 14రకాల పరీక్షలు,67రకాల మందులను గురించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని డాక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అబ్సర్వర్ రాఘవ రెడ్డి, సచివాలయం ఏ యన్ యమ్ మెహరుణ్ణిషా, 104వైద్య సిబ్బంది పద్మజ, రవి, ఆశా కార్యకర్తలు లక్ష్మి దేవి, సుహాషిణి, వంకమర్రి, వద్ద మాను, సిద్దాయపల్లి, చిన్నాయపల్లి గ్రామాలప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ విధానం

విశాలాంధ్ర-కొండాపురం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ విధానం అని, ఇచ్చిన మాట కోసం ఎంతవరకు అయిన వెళ్లే గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పెన్షన్ పెంపు వారోత్సవాల్లో భాగంగా కొండాపురం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా పెన్షన్‌ను రూ.2750 చేయడం జరిగిందని,త్వరలో రూ.3వేలు కూడ చేస్తామని అన్నారు. పెన్షన్ తీసుకోవడంతో గతంలో ఎన్నో ఇబ్బందులు పడేవారని అవ్వ, తాతలు అలాంటి ఇబ్బంది పడకూడదని వాలంటీర్‌లను ఏర్పాటుచేసి 1వ తేదిన తెల్లవారే సమయానికి పెన్షన్ పంపిణి చేస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 6028మందికి నూతనంగా పెన్షన్ మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శోభన్‌బాబు, ఎంపీపీ లక్ష్మిదేవి, జడ్పీటీసీ శేఖర్, ఎంపీడీఓ శశిధర్‌రెడ్డి, అనంతపురం పెద్దిరెడ్డి, ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి, కొండాపురం రామాంజల్‌రెడ్డి, కోడూరు ఎంపీటీసీ రామమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని 35వ వార్డులోని పోసిన కాంపౌండ్‌లో సీసీ రోడ్డు, కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వం ఎమ్మెల్యే కోటా కింద ప్రతి వార్డుకు రూ.20లక్షలు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు. 35వార్డులో రూ.19.50లక్షల వ్యయంతో పోసిన కాంపౌండ్‌లో రోడ్డు, కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిట్టా బాలాజి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, భీమునిపల్లె నాగరాజు, వంశీధర్ రెడ్డి, మున్సిపల్ ఎంఈ సాయికృష్ణ, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్ రహదారులు అధ్వాన్నం

సామాగ్రి వాహనాలకు తిప్పలు - ప్రజాధనం దుర్వినియోగం -సీఎం ఆదేశాలు బేఖాతరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని జగనన్న లే అవుట్ కాలనీలో రహదారులు అధ్వాన్నంగా మారాయి. నిన్నమొన్నటి వరకు వర్షాల కారణంగా నిలిచిన నీటితో ఇబ్బందులు ఏర్పడగా తాజాగా ఇక్కడి మినీ ట్యాంకుల కారణంగా నీరు వృధాగా రహదారులపై చేరి బురదమయంగా మారడం గమనార్హం. ఇక్కడ లేఅవుట్‌లో సుమారు 1200 గృహాలు నిర్మితం కావాల్సి ఉండగా టిడ్కో ఇళ్లు 1584 నిర్మితమవుతున్నాయి. కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు ఉద్దేశించిన మినీ ట్యాంకులకు సంబంధించి కుళాయిలను నిరంతరం వదిలేస్తున్న కారణంగా నీరంతా రహదారులపై చేరుతోంది. ఫలితంగా రహదారులు అధ్వాన్నంగా మారి మురికికూపాలుగా దర్శనం ఇవ్వడంతో పాటు గృహ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి తీసుకు వెళ్లేందుకు అసౌకర్యంగా మారింది. ఆకతాయి పిల్లలు కుళాయిలను అలాగే వదిలేస్తుండడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. నీటి వృధాకు అడ్డుకట్ట వేసి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి పనితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. టిడ్కో భారీ వాహనాల రాకపోకల కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయంటూ వాటిని బాగుచేయాల్సింది కూడా టిడ్కో సంస్థనే అంటూ అడపాదడప ఆయా ప్రాంతాలను సందర్శించి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం మినహా చేసిందేమీ లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు లక్షలు ఖర్చు చేసిన అధికారులు రహదారుల మరమ్మత్తుల పేరిట ఇటీవల జిల్లా కలెక్టర్ విడుదల చేసిన ప్రత్యేక నిధులను సైతం వినియోగించిన వైనం కూడా వుంది. తద్వారా ప్రజాధనం దుర్వినియోగం అవుతోందే తప్ప అధ్వాన్నంగా మారిన రహదారుల ముఖచిత్రం మారకపోవడం విమర్శలకు దారితీస్తోంది. టిడ్కో కాలనీల్లో, లే అవుట్‌లలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం కూడా జరిగిన సమీక్షలో సైతం నొక్కివొక్కానించారు. అయితే క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితులు వేరుగా ఉండడం గమనార్హం. కాగా ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ స్పందిస్తూ నీటి ట్యాంకుల వద్ద నీటి వృధాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి నిధులు నీటి వృధాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పుకొచ్చారు.

కడప నగర అభివృద్ధికి సిపిఐ పోరుబాట

కార్యవర్గ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగర అభివృద్ధి పెండింగ్ పనుల పరిపూర్తికి, నిధుల కేటాయింపులు, విడుదల కోసం ఆందోళనలో చేపడుతున్నప్పుడు సిపిఐ కడప నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో వెంకట శివ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో కడప నగర అభివృద్ధి పడకేసిందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేసిన శిలాఫలకాల అభివృద్ధి పనులే నిధుల కొరతతో కుంటుపడటం దారుణమన్నారు. మూడేళ్ల కిందట సీఎం శంకుస్థాపన చేసిన దేవుని కడప చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవడం సిగ్గుచేటన్నారు. నిధుల కొరతతో రాజీవ్ పార్క్ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులు నత్తనడక నడుస్తున్నాయని విమర్శించారు. నగరంలోని ప్రధాన రహదారులు తప్ప జనావాసాలకు వెళ్లే మిగతా రోడ్లు అన్ని అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు జరగక బుగ్గ వంక సుందరీకరణ పనులు ఆగిపోయాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, కడప నగర త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార ప్రతిపాదనలు కేవలం కాగితాలకే పరిమితమైందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం వెయ్యి కోట్లు విడుదల చేసి కడప నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాటుపడాలని డిమాండ్ చేశారు. నగరాభివృద్ధి పోరాటాలకు సిపిఐ భవిష్యత్ కార్యాచరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కె.మునెయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యు. మద్దిలేటి,నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, పి.మల్లికార్జున, వి. భాగ్యలక్ష్మి, ఎస్ నాగరాజు, నాగిరెడ్డి, భీమరాజు, సి నాగరాజు,భద్రయ్య, పకీరప్ప, రాహుల్, దేవి, వలసిగాండ్ల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణి చేసిన సర్పంచ్

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని టి.చౌదరవారిపల్లె గ్రామంలో వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పెన్షన్లను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. నవరత్నాల్లో బాగంగా వాలంటీర్ ద్వారా పెన్షణ్లను మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్ర పరిధిలోని టి.చౌదరవారిపల్లె పంచాయతీకి గత పెన్షన్ 270కాగా, అదనంగా కొత్త పెన్షన్‌లు 8మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గొడ్లవీడు లో పాత పెన్షన్లు 236, కొత్త పెన్షణ్లు 9 పంపిణి చేసినట్లు సర్పంచ్ చెన్నాకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్లు పంపకం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగ సముద్రం పంచాయతీలోని స్త్రీ శక్తి భవన్లో నూతన పెన్షన్లను ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెన్షన్ పెంపు కార్యక్రమం నిర్వహిస్తూ నేటితో ఆ పింఛన్ 2750 చేరుగా నూతనంగా రంగసముద్రం పంచాయతీలో వృద్ధులు వికలాంగులు వితంతువులు 40 మందికి పంపిణీ చేశామని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇంటి వద్దకే చేరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ వైస్ ఎంపీపీలు సి.భాష, రాజశేఖర్, ఎంపీటీసీ కల్వకురి రమణ, యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి, వార్డు మెంబర్స్ వెంకటసుబ్బయ్య, రుద్రవరం ప్రసాద్, హబీబ్, కో ఆప్షన్ అల్లా, రాళ్లపల్లి రవి, పట్టణాధ్యక్షులు వసంతరాయులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని 7 వార్డు కె అప్పాయపల్లెలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర భాష, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాపు నాయకులు కలిసి కార్యక్రమానికి కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి జగన్ ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వాలని రాబోయే ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, నాయకుడు ధర్మారెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కెమెరిన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

10లీటర్ల నాటుసారా ధ్వంసం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం బక్కన్నగారిపల్లె సమీపంలోని అటవీ ప్రాంతంలో బుధవారం సుమారు 10లీటర్ల నాటుసారా ధ్వంసం చేయడంతో పాటు 600 బెల్లంఊటను ధ్వంసంచేశారు. ఎస్ఐ తిరుపాల్‌నాయక్ మాట్లాడుతూ తమకు రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు తాము తమ సిబ్బందితో కలిసి బక్కన్నగారిపల్లె గ్రామానికి వెళ్లామన్నారు. సమాచారం మేరకు సిబ్బంది వివిధ ప్రాంతాలల్లో పరిశీలించామన్నారు. ఒక ప్రాంతంలో సారా తయారు చేసే బట్టీలు కనిపించాయన్నారు. వాటిని ధ్వంసం చేయడంతో పాటు తయారీదారు వెంకటయ్యనాయక్‌ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

టిడిపి నాయకులకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 31వ డివిజన్ పరిధిలో ఉన్న ఎక్స్పెడ్ కేర్ అధినేత మైనారిటీ నాయకుడు సయ్యద్ నయాబ్, తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు సయ్యద్ మహమ్మద్, టిడిపి మైనార్టీ యువ నాయకులు జియవుద్దీన్‌లు కడప టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి, కడప టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, టిడిపి కడప నియోజకవర్గ ఇన్చార్జి అమీర్‌బాబు, గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, టిడిపి నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డిలను బాణాసంచా పేలుళ్లతో స్వాగతించి, పూలబొకేతో, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో దేశానికే ఆదర్శం ముఖ్యమంత్రి జగన్

సాలాబాద్ సర్పంచ్ మంగతోటి స్వర్ణలత

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : భారతదేశంలోనే సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కేరాఫ్ అడ్రస్ అని సంక్షేమ పథకాల సృష్టికర్త అని సాలాబాద్ సర్పంచ్ స్వర్ణలత అన్నారు. బుధవారం ఒంటిమిట్ట మండలంలోని సాలాబాద్ గ్రామపంచాయతీలో నూతనంగా ఎంపికైన కొత్త పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దేశంలోనే అవ్వాతాతలకు, వింతతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు అందరికీ పింఛన్లు పెంచి వారిని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. సాలాబాద్ గ్రామ పంచాయతీలో 15 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కులమతాలకు అతీతంగా అన్ని కుటుంబాలకు ఏదో విధంగా రూ.2లక్షలు వారికి అందే విధంగా కృషి చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడు చూడలేదని కేవలం పేపర్లకు పబ్లిసిటీకి మాత్రమే ఇచ్చేవారని ఇప్పుడు నిజంగా డబ్బులు ఇచ్చి వారిని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాలాబాద్ పంచాయతీ సెక్రటరీ తెల్లూరు అంజన్‌కుమార్, సంక్షేమ అధికారి, విద్యా సహాయకురాలు జీవనసంధ్య, సర్పంచ్ ప్రతినిధి ఎంపి సుబ్బయ్య (అబ్బులు), సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల స్థలాలకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని అమృతనగర్‌లోని ఫేస్-2లోని 9, 10, 11వ వీధులలో ఉండే దివ్యాంగుల స్థలాలకు రక్షణ కల్పించాలని ఆల్ ఆఫ్‌యూ దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, వై.చలపతి రావు, బాధితురాలు ప్రొద్దుటూరు బావమ్మ, షేక్ బీబీలు తహసీల్దార్ నజీర్‌అహ్మద్, ఆర్ఐ, వీఆర్‌ఏల ఆధ్వర్యంలో దివ్యాంగుల స్థలాలపై విచారణ చేపట్టారు. అ సందర్భంగా అఫ్జల్ మాట్లాడుతూ అమృతనగర్‌లో 2012లో ఇచ్చిన పట్టాలను 21మంది దివ్యాంగులకు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రద్దు చేయడం జరిగిందని అన్నారు. 2017లో ఇచ్చిన లబ్ధిదారులకు మీనాపురంలో ఇంటి స్థలాలు చూపించాలని తహసీల్దార్ ఆదేశించారు. మిగిలిన దివ్యాంగులకు రికార్డు ప్రకారం స్థలాలు చూపించాలని వీర్‌ఓను ఆదేశించారు. ఎవరైన దివ్యాంగులు స్థలాలను ఆక్రమిస్తే వారిపై పోలీస్ కంప్లైంట్ చేయాలని సూచించారు.

1వ డివిజన్లో కొత్త పింఛన్ల కానుక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 2000 నుండి 2750 వరకు పెంచడం జరిగిందని ఒకటవ డివిజన్ కార్పొరేటర్ రామేశ్వరం చెన్నయ్య అన్నారు. అందులో భాగంగా పింఛన్ల వారోత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసిపి సీనియర్ నాయకులు రాజా జ్యువెలర్స్ అధినేత జరుగు రాజశేఖర్ రెడ్డి పాల్గొని పాత కడపలో 38 మందికి వృద్ధాప్య వికలాంగుల పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పింఛన్లు పెంచడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎం వైఎస్ జగన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

చీకటి జీవోల ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చీకటి జీవోల సీఎం జగన్ అని ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యుడు పోతుగుంటి పీరయ్య అన్నారు. ఆయన బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ కుట్రలను జనం భగ్నం చేయనున్నారన్నారు. రాష్ట్రంలో ఏ దిక్కుకు వెళ్ళినా చంద్రబాబుకు జనం బ్రహ్మరథం పడుతూ జేజేలు కొడుతున్నారు. చంద్రబాబు, లోకేష్‌ల రోడ్ షోలు, సభలు, పాదయాత్రను అడ్డుకునేందుకు చీకటి జి.ఓను తెచ్చారని వాస్తవాలు తెలుసుకున్న జనం జగన్ కుట్రలను భగ్నం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్ అక్రమ,అవినీతి పాలనను చంద్రబాబు రోడ్ షోలు,బహిరంగ సభల ద్వారా చెబుతుంటే విశేషంగా ఆదరిస్తున్నారని ఇది తెలిసి జగన్ అసహనానికి గురవుతున్నారు అని అన్నారు. ఎలాగైనా నిరోధించాలని చీకటిజి.ఓల ద్వారా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కొందరు పోలీసు అధికారులు జగన్ కు కొమ్ము కాయడం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమాన పరిచినట్లే అని అన్నారు. ఇప్పటికైనా జగన్ కళ్ళు తెరచి చీకటి జి.ఓ లను ఉపసంహరించుకోవాలని లేకుంటే ప్రజాదరణ ప్రజాగ్రహంగా మారుతుందని తద్వారా జగన్ ప్రభుత్వం కుప్పకూలడం తథ్యమన్నారు.

సిసిరోడ్ల నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర- పులివెందుల: సింహాద్రిపురం పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మకాలనీలో సిసిరోడ్ల నిర్మాణానికి బుధవారం మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ప్రత్యేక చొరవతో ఇక్కడ సుమారు రూ.70లక్షల వ్యయంతో సిసిరోడ్లు వేయనున్నారు. సిసిరోడ్ల నిర్మాణానికి కృషి చేసిన సీఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డిలకు కాలనీ వాసులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు పి రామ్మోహన్, పాఠశాల కమిటీ చైర్మన్ అన్నం సురేష్, వార్డు సభ్యుడు మహబూబ్‌షరీఫ్, గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పొన్నతోట పేరిట పుస్తకాల వితరణ

విశాలాంధ్ర-వేంపల్లె: కడప జిల్లా కమ్యూనిస్టు యోధుడు "కడపజిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణ శిల్పి కామ్రేడ్ పొన్నతోట వెంకటరెడ్డి" పేరిట రచించిన వెంకటరెడ్డి జీవిత చరిత్ర పుస్తకాలను ఆయన కుమారుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ(రాష్ట్రపతి) అవార్డు గ్రహీత గంగాధర రెడ్డి ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు సంధ్యారాణికి బుధవారం వితరణ అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనంద్వారా వచ్చే జ్ఞానం అపారమైనదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా, జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతగా పొన్నతోట వెంకటరెడ్డి విశిష్టమైన కృషి చేశారన్నారు. ఆయన జీవిత చరిత్రను వెలుగులోకి తెచ్చి న రచయిత గంగాధర రెడ్డిని అభినందించారు.

మహేష్‌గుప్తాకు వేలూరు పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పాత్రికేయుడు మహేష్‌గుప్తాను బుధవారం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మహేష్‌కు తీవ్రమైన చలిజ్వరంతో పాటు వెన్నునొప్పి రావడంతో వైద్యచికిత్స కోసం స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. చాలా కాలంగా మహేష్ విలేకరితో పాటు యాడ్, సర్క్యులేసన్ రెప్రజెంటివ్‌గా పనిచేస్తున్నారు. మహేష్ ఆస్పత్రిలో చేరారన్న విషయం తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మహేష్ ఆరోగ్యం గురించి డాక్టరును అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్ కమిషనర్ తీరు సరికాదు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదు కూరు మున్సిపాలిటీలో మంచినీటి కుళాయిల కనెక్షన్ కట్ చేయటం విషయంలో మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలి సరిగ్గలేదని సిపిఎం మండలకార్యదర్శి షరీఫ్ విమర్శించారు. బుధవారం మైదుకూరు మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందిని వెంటబెట్టుకుని బద్వేల్ రోడ్డులోని బాలాజీ స్టిక్కరింగ్ షాప్ సందులో దాదాపు 10, ఇండ్లకు నీటిపన్ను, ఇంటిపన్ను చెల్లించలేదని ఇంట్లో నివసించేవారికి కనీస సమాచారం ఇవ్వకుండ కుళాయి కనెక్షన్లు కట్ చేసుకుని వెళ్లారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ కమిషనర్‌ను నిలదీయగా ఇంటి ఓనర్ పన్నులు చెల్లించని కారణంగా కనెక్షన్లు కట్ చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగ షరీఫ్ మాట్లాడుతూ ఇంటి ఓనర్ పన్నులు చెల్లించకుంటే ఇంట్లో బాడుగకు ఉండే వారి దృష్టికైన తీసుకురావాలని చెప్పా పెట్టకుండ కనెక్షన్లు కట్ చేయటం సరికాదని దీనివల్ల బాడుగకు ఉండేవారు ఎంత ఇబ్బంది పడతారో తెలియదా అని ప్రశించారు. మున్సిపల్ కమిషనర్ తన పద్దతి మార్చుకోవాలని కనీస సమాచారం ఇవ్వాలని వారన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

జీఓ నెంబర్ 1 ని తక్షణమే రద్దు చేయాలి :సీపిఐ

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణగదొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1 ని జారీ చేసిందని,నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, జీవో నెం.1 చీకటి జీవోగా చరిత్రలో నిలిచిపోతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్,పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారము పీలేరు లో జరిగిన ఆ పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ,టి.ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు, మీడియా బయటపెడుతున్నాయనే కక్షతో జీవో నెం.2430 తెచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఏకంగా ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.1 తెచ్చారని మండిపడ్డారు. ప్రజలు, పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయకూడదు, తప్పుల్ని ఎత్తి చూపకూడదు అనడం ప్రజాస్వామ్యాన్ని హరించడమేనని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో జలాలుద్దీన్, శేషాద్రి,అన్సర్, రెడ్డి శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వా లక్ష్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం మూడవ గ్రామ సచివాలయం పరిధిలోని తొమ్మిదవ వార్డులో ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, తాసిల్దారు బి రామమోహన్, ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, కోడూరు గ్రామపంచాయతీ సెక్రటరీ కె రామసుబ్బారెడ్డి, సర్పంచ్ బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, ఎంపిటిసిలు మల్లికార్జున, ఆంజనేయులు, రౌఫ్, వార్డు నెంబర్ సింగమాల వినోద్ కన్నా, కొప్పల శంకరయ్య,గిరిజన నాయకులు పాలెంకోట చంద్రయ్య,హేమేశ్వర్ రెడ్డి,బి నాగరాజ, రమణారెడ్డి, గ్రామసచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ఉద్యమిద్దాం:సిపిఐ

విశాలాంధ్ర -రాజంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1861 పోలీసు యాక్ట్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజంపేట సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఏ పార్టీలు సభలు, సమావేశాలు కార్యక్రమాలు నిర్వహించరాదని 1861 చట్టాన్ని తీసుకురావడం జగన్ ప్రభుత్వ రాక్షసత్వానికి పరాకాష్ట అన్నారు. ఇలాంటి సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదిక పైకి వచ్చి చట్టం ఉపసంహరించే వరకు పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, సిపిఐ నాయకులు నాగేశ్వరావు, మస్తాన్, వెంకటేష్, సురేష్ శెట్టి, ఎల్లయ్య, గిరి పాల్గొన్నారు.

చంద్రబాబు ను కలిసిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను బుధవారం బెంగళూరు లోని కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నందు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుకు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కుప్పం పర్యటనలో భాగంగా బెంగళూరు ఎయిర్ పోర్టు కు చేరుకున్న చంద్రబాబు నాయుడు ను రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి గంట నరహరి తో కలిసి కలిసినట్లు తెలియజేశారు. నియోజకవర్గ స్థితిగతులపై పలు అంశాల పట్ల చంద్రబాబుతో చర్చించినట్లు తెలిపారు.పార్టీ కార్యక్రమాల పట్ల చంద్రబాబు ఆరా తీసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నట్లు అయనకు తెలియజేసినట్లు అన్నారు. పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించడంతో పాటు ప్రజలలో మమేకమై పార్టీ విజయం సాధించే దిశగా నాయకులు, కార్యకర్తలతో కలసికట్టుగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించినట్లు రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

ప్రజలకు భరోసా కల్పించడమే టిడిపి ధ్యేయం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యల్ని కష్టాలను తెలుసుకొని వారికి భరోసా ఇవ్వడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమన్నారు. బుధవారం రాయ చోటి పట్టణం కొత్తపల్లె 4 వ వార్డు లో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో 'రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాము కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మొత్తం 10 అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడడంతో నాయకులు ముఖం సాటేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వల్లి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఎస్కె హుస్సేన్ ,పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా ,మాజీ కౌన్సలర్ మహేబూబ్ బాష, సోనిరాజ్ కలిమ్ ,కొట్టే చలపతి, టిడిపి నాయకులు శేషి జాబిర్,అత్తర్ జావిద్, సాయి,మహమ్మద్ జాఫర్ ఫయాజ్ బాడీబిల్డర్, శివారెడ్డి, గంగయ్య , దిలీప్ రాజు, సయ్యద్, వెంకట్రామిరెడ్డి, షబ్బీర్ ఆహ్మద్ , అలీ , మరియు టిడిపి కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

గిరిజన క్యాలెండర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ యానాది గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తయారైన నూతన సంవత్సరం 2023 క్యాలెండర్లను బుధవారం ఉదయం వినాయకనగర్ లో ఏపి యానాది గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెట్లూరి లక్ష్మినారాయణ అద్వర్యంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఘనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవన శైలి మార్పుకు కృషి చేస్తున్నామన్నారు.ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఐటిడిఏ) ద్వారా గిరిజనుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారన్నారు.అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ,చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, కోడూరు పట్టణం కన్వీనర్ సిహెచ్ రమేష్ బాబు, గిరిజన నాయకులు పాలెంకోట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి ఐదు లక్షలు మంజూరు చేయాలి:సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ ఆధ్వర్యంలో చిట్వేలు మండలం మైలపల్లి పంచాయతీ రాజారెడ్డి ఎస్టీ కాలనీలలో జగనన్న కాలనీ తిమ్మాయపాలెం పంచాయతీ తిమ్మాయపాలెం ఎస్టీ కాలనీ పరిశీలించారు. ముఖ్య అతిథిగా సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మిస్తున్న వైఎస్ఆర్ సిపి ఇంటి నిర్మాణంకు ఇస్తున్న రూ.1,80,000లు ఏమాత్రం సరిపోదని పునాదికి మాత్రమే సరిపోతుందన్నారు. పెరుగుతున్న ఇంటి నిర్మాణ ధరలకు అనుగుణంగా 5 లక్షల ఇవ్వాలని వాళ్లు డిమాండ్ చేశారు. ఒక ఇల్లు కట్టుకోవాలంటే దాదాపు 5 లక్షల నిర్మాణానికి ఖర్చు అవుతుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1861 జీవోను తక్షణమే రద్దు చేయాలని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని తెచ్చిన జీవోను రద్దు చేయాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:కలెక్టర్

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు -పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మదనపల్లె: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లెలోని ఎన్.వి.ఆర్ కళ్యాణమండపంలో అవ్వ తాతలకు, అక్కా చెల్లెమ్మలకు వైయస్సార్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని కొన్ని చిన్న చిన్న సాంకేతిక కారణాలవల్ల పింఛన్లు రానివారు ఆయా సచివాలయాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే వారి దరఖాస్తును పరిశీలించి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్లు రాలేదని నిరుత్సాహం చెందకుండా వెంటనే సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 7020 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జనవరి-2023 నుంచి 2750 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ మన రాష్ట్రానికి తలరాత మార్చే నాయకుడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనోజా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాతలకు పింఛన్లు పెంచడంతో వారి ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క మహిళ యోగక్షేమాలు చూస్తూ జగనన్న పాలన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మదనపల్లె ఎన్విఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా 879 మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పింఛన్దారులకు పింఛన్ అర్హత పత్రాలను ముఖ్య అతిథులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, ఆర్డీవో మురళి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఎంపీడీవో తాజ్ మజురుద్, పింఛన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూబి అస్తవ్యస్థానికి బాధ్యులు ఎవరు?

అప్పటి నిధులు కోటి ఇరవై లక్షలు నీటి ప్రాయం

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు రైల్వే కేంద్రమైన ఆర్‌యూబి విషయం ఇపుడు కోర్టు గడప వరకు వెళ్లడం చర్చనీయాంశమైంది. వివరాలలోకి వెలితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ కేంద్రమంత్రి సాయిప్రతాప్ చొరవతో నందలూరులో రైల్వే ఆర్‌యూబిని దాదాపు కోటి ఇరవై లక్షల రూపాయలతో నిర్మించడం జరిగింది. అయితే ఆర్‌యూబి కట్టినప్పటి నుండి వాహనదారులకు ఇక్కట్లే తప్ప ఒరిగిందేమి లేదని స్థానిక ప్రజలు వాపొతున్నారు. రైల్వే గేటు వేసినపుడు ద్విచక్రవాహనాలు, ఆటోలు, చిన్న చిన్న వాహనాలు వెళ్ళేందుకు ఈ ఆర్‌యూబిని నిర్మించినా వర్షం వస్తే మాత్రం సంవత్సరాది కాలం నీరు ఆర్‌యూబిలోనే వుండిపోయి వాహనదారులకు ఇబ్బందులను తెస్తూనే వుంది. ఈ ఆర్‌యూబి ప్రక్కనే నందలూరు కన్యకా చెరువు నుండి ఇసుకపల్లె ప్రాంతం నుండి వచ్చే ప్రధాన కాలువ వుండడంతో, ఆ కాలువలో ప్రవహించు నీరు ఈ ఆర్‌యూబి గోదల నుండి ఊటగా వచ్చి నిలిచిపోతోంది. దీనితో కాలువలో వుండే నీరు తగ్గినా ఆర్‌యూబిలో మాత్రం నీరు ఎక్కడికి పోకుండా నిలిచివుంటుంది. దీనితో వాహనదారుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావని, నీరు వాహనాలలోకి వెళ్ళి వారాని కొకసారి మరమ్మత్తులు చేయవలసివస్తోందని వాపోతుండడం గమనార్హం. దీనితో ప్రధాన కాలువ పక్కన ఆర్‌యూబి నిర్మించడం సరికాదని, ఎటువంటి పరిశీలనలు లేకుండా ఆర్‌యూబి నిర్మించి ప్రభుత్వ నిదులను సర్వనాశనం చేశారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని రైల్వే అధికారులను కలిస్తే, అది తమకు సంబంధం లేదని, పంచాయితీ వారు చూసుకోవాలని, పంచాయితీ వారిని అడిగితే తమకు సంబంధం లేదని రైల్వే వారు చూసుకోవాలని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోగా చేసేది ఏమి లేక స్థానిక ప్రజలు ఆ మురికి నీళ్లతోనే సావాసం చేస్తూ ఆర్‌యూబి అస్తవ్యస్తానికి బాధ్యులు ఎవరని, కోటి ఇరవై లక్షలు నీటి ప్రాయమైందని వాపోతూ ఆవేదన చెందుతున్నారు. అధికారులు ఎంతవరకూ పట్టించుకోక పోవడంతో స్థానిక వ్యక్తి నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు ప్రైవేటు కేసు వేయడంతో కోర్టు రైల్వే అధికారులను పిలిపించి వారం రోజులలో ఆర్‌యూబి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు సమాచారం. దీనిపై రైల్వే అధికారులు ఎలా స్పంచిస్తారో వేచి చూడాలి.

విధులు సక్రమంగా నిర్వహించండి

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులకు బుధవారం ఎంఈఓ మహేశ్వర రావు అధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ సభా భవనము నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యార్థిని విద్యార్థుల నోట్ బుక్కులను విధిగా తనిఖీ చేయాలని వారికి ఇచ్చిన హెూంవర్క్ సక్రమంగా చేసరలేదా తనిఖీ చేయాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఫేస్ అటెండెన్స్ ఇతర యాప్ లను సక్రమంగా నిర్వహించాలని విద్యా అమృత మహెూత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఏదో ఒక అంశంపై ప్రాజెక్ట్ వర్క్ తయారు చేయాలని ఆయన తెలియజేశారు.

నల్లతిమ్మాయపల్లెలో వైఎస్సార్ పింఛన్ కానుక

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నల్లతిమ్మయ పల్లి గ్రామ పంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2500 రూపాయలున్న పింఛన్ ను 250 రూపాయలు పెంచి 2750 రూపాయలను సర్పంచ్ గీతాల శిరీష నరసింహారెడ్డి చేతుల మీదుగా అవ్వ - తాతలకు, వృద్ధులకు, వికలాంగులకు బుధవారం అందజేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలల్లో భాగంగా ముఖ్యమంత్రి ఆశయాలను నేరవేర్చడంలో కార్యకర్తలుగా సేవలు అందించే దశలో మేమున్నామంటూ కార్యకర్తలుగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు రామచంద్ర, వార్డ్ సభ్యులు ఈగ శివారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు నరసారెడ్డి, సచివాలయం కన్వీనర్ గడికోట దివాకర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

విశాలాంధ్ర-రామాపురం : ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న జగన్ ప్రభుత్వంనికి రోజులు దగ్గరపడ్డాయని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నీలకంతరావుపేట పంచాయతీ పరిధిలోని దర్గా సమీపంలో కార్యక్రమానికి హాజరై అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రజా ఆదరణ చూడలేక ప్రత్యేక జీవ జారీ చేసి సమావేశాలు, బహిరంగ సభలు ర్యాలీలు, నిర్వహించకుండా అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక జీవో తీసుకొచ్చి ప్రజా గొంతును నొక్కుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వం పైన పూర్తి ప్రజా వ్యతిరేకత ఉండడంతో దాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి జీవోలను తెచ్చి అడ్డుకుంటున్నారన్నారు. అనంతరం ఆయన దర్గా లో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆలమూరు రఫీ. బిసి సాధకార సమితి బాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ శివప్రసాద్, మండల మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా,సుబాన్‌బాష, మస్తాన్వలి, షబీర్, నాగబసిరెడ్డి, రాజారెడ్డి, ప్రదీప్ రెడ్డి, జెసిబి నాగేంద్ర, భాషవల్లి, మహమ్మద్, ఆర్మీయన్ తదితరులు పాల్గొన్నారు.

సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలో బుధవారం రాజంపేట మండలంలో ఎంఎస్పి జిల్లా నాయకులు మంద శివ ఆధ్వర్యంలో మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వెనకచర్ల శివయ్య మాదిగ పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీలకు రాజ్యాధికారం రావాలని ఉద్దేశంగా ఏర్పాటైనదే మహాజన సృష్టి పార్టీ అని ఈ రాష్ట్ర రాజకీయాలు కేవలం రెండు కులాల మధ్య నలిగిపోతున్నటువంటి విషయాన్ని అన్ని కులాలు గమనించాలని అన్ని కులాలు నలిగిపోతున్నాయని మేమెంత జనాభా మాకు అంత వాటా రావాలని అన్ని కులాలకు సమన్యాయం జరగాలని ఉద్దేశంతో ఎమ్ ఎస్ టి పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు గతంలో చిన్నపిల్లల గుండె జబ్బులు విషయం లోనూ వికలాంగులు మరియు వృద్ధులు వితంతువుల పెన్షన్ కోసం మహాజన పార్టీ పోరాటాలు చేసి సాధించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందా శివయ్య పాల్గొన్నారు.

జగనన్న లేఔట్లలో మౌలిక వసతులు కల్పించాలి

ఇళ్ల నిర్మాణాలను నిర్లక్ష్యం చేయరాదు

జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-కురబలకోట: నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కురబలకోట మండలం, కడప క్రాస్ లే అవుట్ ను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. కడప క్రాస్ లేఅవుట్ నందు మొత్తం 162 ఇల్లు మంజూరయ్యాయని ఇవన్నీ త్వరితగతిన పూర్తి చేసేందుకు లబ్ధిదారులను అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఇల్లన్నీ పూర్తయితే రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల ప్రగతి సాధనలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దస్తగిరి, ఎంపీడీవో దిలీప్, సర్పంచ్ సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటి ఇండస్ట్రీ ను సందర్శించిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర -మదనపల్లి: మిట్స్ కళాశాలు బి టెక్ మూడవ సంవత్సరము ఈసీఈ చదువుతున్న విద్యార్థులు కర్ణాటక రాష్ట్రము లోని బెంగళూరు లోని ఐటీఐ ఇండస్ట్రీ ను సందర్శించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ అన్నారు. టెలి కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో గల అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారని ఆయన అన్నారు. భారత దేశంలోని బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, ముంబై, న్యూఢిల్లీ మరియు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 17 ఇతర ప్రదేశాలలో ఉన్నాయి అని తమ విద్యార్థులు బెంగళూరు విభాగమును సందర్శించారని అన్నారు. కంపెనీ గిగాబిట్ పాసివ్ ఆప్టికల్ నెట్‌వర్క్ , మేనేజ్డ్ లీజ్డ్ లైన్ నెట్‌వర్క్ ఉత్పత్తులు, స్టాండ్ అలోన్ సిగ్నలింగ్ ట్రాన్స్‌ఫర్ పాయింట్, యాక్సెస్ పాయింట్, రేడియో మోడెమ్,సెట్ వంటి ఉత్పాదక ఉత్పత్తులతో సహా విభిన్న ఉత్పత్తులను అక్కడ సిబందితో అడిగి తెలుసుకున్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన జడ్పీటీసీ

విశాలాంధ్ర-కెవిపల్లి: పీలేరు నియోజకవర్గంలోని కే వీ పల్లి మండలం గర్నిమిట్ట పంచాయతీ గర్నిమిట్ట లో జగన్నన ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ కానుకను ఈ సంవత్సరంలో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను బుధవారం మండల జెడ్పీటీసీ గజ్జల శృతి శీను రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిగ్బతుల్లా, మండల ప్రత్యేక ఆహ్వానితులు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ రమణమ్మ, వైస్ సర్పంచ్ వేణుగోపాల్, వార్డ్ మెంబర్లు ముబారక్, చలపతి, నాయకులు బీసీ నాయకుడు ఎల్లయ్య,బలరాం రెడ్డి, నాగి రెడ్డి, జయచంద్ర రెడ్డి, సచివాలయ స్టాఫ్, వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామసముద్రం: మండల కేంద్రంలో భవిత స్కూల్ నందు లూయిస్ బ్రెయిలీ జయంతిని మండల విద్యాధికారి హేమలత మరియు తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ప్రపంచానికి వెలుగునిచ్చారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు హేమలత మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అందుల పాలిట దైవమని అతని మనమందరం దేవుడితో సమానంగా చూసుకోవాలని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను దివ్యాంగులు సక్రమంగా వినియోగించు కోవాలని దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణస్వామి నాగేంద్ర ప్రసాద్ దేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పీలేరులో యంఎస్ పి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: యంఎస్ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీలేరు లో పంచాయతీ మిట్ట మీద యంఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి యంఎస్ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ(యంఎస్)నియోజకవర్గ ఇంచార్జి నడిమికండ్రిగ సుధాకర్ బాబు మాట్లాడుతూ మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వం లోనే యంఎస్ ద్వారా బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని యంఎస్ ద్వారానే ఎస్సి,ఎస్టీ,బీసీ ,మైనారిటీలు తమ హక్కులను సాధించుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యంఆర్ పిఎస్ జిల్లా కో కన్వీనర్ సద్దల ప్రేమ్ కుమార్ మాదిగనాయకులు కె .తిమ్మయ్య, కె .ప్రసాద్,ఏ .శివకుమార్,.శ్రీనివాసులు,కె .కుమార్, ఏ .రెడ్డి, మైనార్టీ నాయకుడు వెల్డింగ్ బాషా, చల్లా శ్రీరాములు, సాయి, నవీన్,జనార్దన్, రెడ్డీస్ యాదవ్, రాకేష్, హేమంత్,గంగాధర్, శ్రీనివాసులు, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధినేతను కలిసిన సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు కలిశారు. బెంగళూరులోని విమానాశ్రయంలో కుప్పం పర్యటన సందర్భంగా విచ్చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడును సుగవాసి ప్రసాద్ బాబు కలిశారు. నియోజకవర్గ పరిస్తితులపై ఆరా తీశారు. పార్టీ గెలుపు కోసం కష్టపడాలని సూచించినట్లు సుగవాసి తెలియజేశారు.

మానవత్వాన్ని చాటుకున్న టిడిపి నేత

విశాలాంధ్ర - రాజంపేట: రాజు విద్యాసంస్థల అధినేతగా, టిడిపి నేతగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటూ తనదైన శైలిలో నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే రాయచోటి నుండి రాజంపేటకు వస్తున్న తరుణంలో పాలెం సమీపంలో హరే రామ ట్రస్ట్ చెందిన వాహనం బోల్తా పడింది. ఇది గమనించిన టిడిపి నేత జగన్మోహన్ రాజు వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి హరే రామ బాధితులను సొంత వాహనంలో ఎక్కించుకుని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే ఆసుపత్రి వద్దకు చేరుకొని గాయపడిన వారిని పరామర్శించి, గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చి ధైర్యాన్ని నిచ్చారు. వీరి వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : నామాలగుట్ట లక్కిరెడ్డిపల్లె కస్తూరిబా పాఠశాల గద్దగుండ్ల రాచపల్లి వద్ద నామాల గుట్టపై నూతనముగా నిర్మిస్తున్న ఈ ధర్మశాస్త్ర ఆలయ నిర్మాణానికి రామాపురం మండలంలోని విద్యుత్ శాఖ ఏఈ లక్కిరెడ్డి వరప్రసాద్ రెడ్డి బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గంగరాజు, వెంకటేష్, సుధీర్, నాగేంద్రలు మాట్లాడుతూ నామాల గుట్టపై గత నూతనంగా నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. అంతే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి కార్తీక మాసం మొదలుకొని అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం వరకు మాల ధరించిన అయ్యప్ప లందరికీ మధ్యాహ్నము రాత్రి పూట బిక్ష ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆలయ నిర్మాణానికి మరింత మంది దాతలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాలివీటి సురేంద్రారెడ్డి స్వామి, రామాంజనేయ స్వామి, జగన్మోహన్ రెడ్డి, ఏడుకొండలు, అయ్యప్పలు స్వాములు పాల్గొన్నారు.

రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు త్వరగా చేయండి

- ఫారెస్ట్ పరిధిలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు గుర్తించిన ప్రదేశంలో అటవీ భూమి ఇవ్వండి
- రాజంపేట- రాయచోటి అటవీ ప్రాంతం మార్గమధ్యంలో కల్వర్టు బ్రిడ్జి వెడల్పు పనులను ప్రారంభించండి
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు త్వరగా చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫారెస్ట్ శాఖతోపాటు ఇతర శాఖలతో రిజర్వ్ ఫారెస్ట్ లో రోడ్ల వెడల్పు, బిఎస్ఎన్ఎల్ టవర్స్ ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనుల కోసం ఫారెస్ట్ ల్యాండ్ కు బదులుగా ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమి ఫారెస్ట్ డిపార్ట్మెంటుకు కేటాయింపు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ మాట్లాడుతూ...రైల్వేకోడూరు మండలంలోని శెట్టికుంట ఎస్టీలకు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న అటవీ భూమి వ్యవసాయ సాగు భూమిలో భాగంగా....ఫారెస్ట్ భూమిని స్వాధీనంలో భాగంగా...చిట్వేలి మండలంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమి 99 ఎకరాలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు కేటాయించాలని సూచించారు. సుండుపల్లి - రాజంపేట అటవీ మార్గంలో ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి రోడ్డుకు అదనంగా వెడల్పు కోసం సేకరిస్తున్న అటవీ భూమి బదులు 39 ఎకరాలు ప్రభుత్వ భూమిని చిట్వేల్ మండలంలో ఫారెస్ట్ డిపార్ట్మెంటుకు అప్పచెప్పాలని అధికారులను ఆదేశించారు. రాజంపేట పరిధిలోని ఏకిరిపల్లి, బిగడపల్లి, చింతలకోనలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు గుర్తించిన ప్రదేశంలో ఫారెస్ట్ ల్యాండ్ ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులను సూచించారు. ఇచ్చిన ఫారెస్ట్ ల్యాండ్ కు బదులుగా ప్రభుత్వ భూమి ఇవ్వడం జరుగుతుందని సూచించారు. రాజంపేటలో నగరవరం ఏర్పాటుకు 35 హెక్టార్లు డీపీఆర్ సిద్ధం చేసి గవర్నమెంట్ సబ్మిట్ చేయడం జరిగిందని, ఆ పనుల వెంటనే మొదలుపెట్టాలని ఫారెస్ట్ అధికారులను సూచించారు. రాయచోటి, మదనపల్లిలో నగరవనం ఏర్పాటులో భాగంగా డిపిఆర్ సబ్మిట్ చేసి పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. రాజంపేట- రాయచోటి అటవీ ప్రాంతం మార్గమధ్యంలో అతి తక్కువ వెడల్పుతో ఉన్న కల్వర్టు దగ్గర వెడల్పు చేసేందుకు కొలతలు వేసి 60 అడుగుల వరకు బ్రిడ్జి ఏర్పాటు చేసేలా చూడడంతోపాటు ఫారెస్ట్ ల్యాండ్ బదులు ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్ట్మెంటుకు అప్పజెప్పాలన్నారు. బ్రిడ్జి వెడల్పు పనులను వెంటనే మొదలు పెట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా అభివృద్ధి పనులకు సంబంధించి అటవీ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో డిఆర్ఓ సత్యనారాయణ, రాజంపేట, రాయచోటి ఆర్డీఓలు కోదండ రామిరెడ్డి, రంగస్వామి, డివిజనల్ ఫారెస్ట్ అధికారి నాగమనేశ్వరి, రాయచోటి, మదనపల్లి మున్సిపల్ కమిషనర్లు రాంబాబు, ప్రమీల, డిపిఓ ధనలక్ష్మి, భూ సేకరణ విభాగపు సూపరింటెంట్ నాగభూషణ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఆర్ అండ్ బి, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

జీఓ నెంబర్ 1 ని తక్షణమే రద్దు చేయాలి

- ప్రజాస్వామ్య ప్రక్రియకు అడ్డుచెప్పడమే
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ

విశాలాంధ్ర-పీలేరు:ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణగదొక్కేందుకే) రాష్ట్రప్రభుత్వం జీవోనెం1ని జారీ చేసిందని, నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, జీవోనెం1 చీకటి జీవోగా చరిత్రలోనిలిచిపోతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్,పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం పీలేరు లో జరిగిన ఆ పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ ,టి.ఎల్ వెంకటేష్ మాట్లాడుతూగతంలో ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు,మీడియాబయటపెడుతున్నాయనే కక్షతో జీవో నెం.2430 తెచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఏకంగా ప్రతి పక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.1 తెచ్చారని మండిపడ్డారు. ప్రజలు, పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయకూడదు, తప్పుల్ని ఎత్తి చూపకూడదు అనడం ప్రజాస్వామ్యాన్ని హరించడమేనని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం దుర్మార్గమన్నారు.ఉద్యమం అనే మాట ఎంతో పవిత్రమైనది. ప్రభుత్వ అన్యాయాలను, అవినీతిని, ప్రజా సమస్యలను ఎండగడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించే హక్కుల సాధనకు ఆయుధంగా ఉన్న ఉద్యమాలను అణగ దొక్కేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు అని ధ్వజమెత్తారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సభలు, సమావేశాలకు, పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే జగన్రెడ్డి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టేవాడా? అని నిలదీశారు. ప్రభుత్వ వేధింపు లకు, ఆంక్షలకు భయపడేది లేదు. ప్రజా సమస్యలపై , కార్మికవర్గ సమస్యలపె పోరాటంకొనసాగుతుంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా , కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడానికి ప్రజా సమస్యలు కార్మిక వర్గ సమస్యలుపరిష్కారం కానప్పుడు ప్రజలు కార్మికులు రోడ్లమీదకు వచ్చి నిరసనలు తెలియజేసే హక్కులనూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం హరిస్తుయన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 2వ తేదీన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటినితీసుకొచ్చిందనిఈ జీవో రద్దు చేసేంతవరకు ఏఐటీయూసీ,ఇతర కార్మిక సంఘాలను రాజకీయ పార్టీలను కలుపుకుని ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జలాలుద్దీన్, శేషాద్రి,అన్సర్, రెడ్డి శేఖర్, కుమార్ పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఉచిత మాదిరి నమూనా ప్రశ్నా పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు:స్థానిక మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తాము రాయబోయే పబ్లిక్ పరీక్షకు సంబంధించి సులభతరం చేయుటకు ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం విద్యార్థులకు యు.టి ఎఫ్ ఆధ్వర్యంలో నమూనా మాదిరి ప్రశ్నావళి పత్రాలను పుస్తక రూపంలో ఉచితంగా అందించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం స్థానిక అయ్యప్ప రెడ్డి కాలనీ జడ్పీ భాలికోన్నత పాఠశాలలో మాధురి ప్రశ్నాపత్రాలను సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ అన్నమయ్య జిల్లా సహాధ్యక్షులు ఎస్.శివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది అని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు వారి బంగారు భవిష్యత్తు దృష్ట్యా ఉచితంగా మాదిరి ప్రశ్నాపత్రాలను పుస్తక రూపంలో తెలుగు మరియు ఇంగ్లీషు మాధ్యమ విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెటీరియల్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు చే తయారు చేయబడిందని,ఇంకా కావాలంటే తక్కువ కాస్ట్ తో అందివ్వడం జరుగుతుందని తెలిపారు.పై కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సి.హెచ్ మునిరెడ్డి, జిల్లా కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, సుధాకర్, మండల కోశాధికారి పి.మస్తాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.జయమ్మ, బోధనా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టీ, బి సి, మైనార్టీల సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-పీలేరు: విజయవాడలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీ, బిసి, మైనార్టీల సమీక్షా సమావేశం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ లో జరిగింది. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రుద్రరాజు పాల్గొన్నారు.రాష్ట్ర నలు మూలలనుంచి ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.అన్నమయ్య జిల్లా రాష్ట్ర మైనార్టీ ఉపా ధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా,జిల్లా బిసి సెల్ అధ్యక్షులు బి ఆర్ మల్లికార్జున మండలాల వారిగా సమస్యలపై రుద్రరాజు దృష్టికి తీసుకోవెళ్ళారని వారు విశాలాంధ్రతో చరవాణి ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పూర్వవైభవం తీసుకురావాలని, అందుకు సంబంధించి "ఘర్ వాపసి"కార్యక్రమం చేపట్టి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకులకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వాలని,పార్టీ కార్యక్రమాలపై దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని,అలాగే నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంఏర్పాటు చేసి ప్రతి నెల సమావేశాలు నిర్వహించాలని అధ్యక్షులు రుద్రరాజును కోరారు.ఆయన స్పందించి ఈ సమ స్యలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకోవెళ్తామని హామీ ఇచ్చారు.

ఆపస్ 2023 క్యాలెండర్ వితరణ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం, గవర్నమెంట్ హైస్కూల్, జెడ్.పి. గర్ల్స్ హైస్కూల్ , పీలేరు మెయిన్ హైస్కూల్స్ లో 2023 నూతన క్యాలెండరులను ఆపస్ జిల్లా అధ్యక్షులు కె. రమణారెడ్డి అందించారు. ఈ సంవత్సరం గురుశిష్య సంబంధంపై చిత్రాలు ముద్రించటం చాలా సంతోషకరం అని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల విద్యాశాఖాధికారి బాలాజీ నాయక్, హెచ్.ఎం.లు రంగనాథరెడ్డి, జయమ్మ, ఆపస్ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్రరెడ్డి, మండల అధ్యక్షులు మాండవ్య రెడ్డి, ఉపాధ్యాయులు జానం సుజాత, సౌజన్య, శ్రీకళ, కిషోర్ కుమార్ రెడ్డి, సురేష్, మీనా కుమారి, జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు సూచించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో జరిగిన సమీక్ష లో భహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడానికి వీలుగా గల ప్రదేశాలకు దగ్గర లోనే ఎక్కువ నేరాలు జరిగినట్లు గుర్తించబడినది. జిల్లాలో మద్యం సేవించి నేరాలు జరుగుటకు వీలైన ప్రదేశాలుగా 262 ప్రదేశాలను గుర్తించబడినవి. అలా గుర్తించబడిన ప్రదేశాలను ఆయా పరిది లోని పోలీస్ అధికారులు పంచాయితీ, మునిస్పల్ సిబ్బందితో అట్టి ప్రదేశాలలో గల చెత్తా చేదారము, చెట్లను తొలగించి సుబ్రపరచి అక్కడ హెచ్చారిక బోర్డ్స్ ను ఏర్పాటు చేయడమైనది. వీటితో పాటు పై తెల్పిన ప్రదేశాలలో ప్రతి రోజూ పోలీస్ల గస్తీ మరియు పెట్రోలింగ్ , విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా తరచుగా అట్టి ప్రదేశాలను తరచుగా పరిశీలించాలని పోలీస్ అధికారులను ఆదేశించడమైనది. అందువలన ప్రజలు పై తెల్పిన ప్రదేశాలలో ప్రదేశాలలో మద్యం సేవించిన అస్సంగిక కార్యకలాపాలకు పాల్పడిన దేగ్గరలో గల పోలీస్ స్టేషన్ కు గాని డయల్ 100 కు గాని సమాచారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందిచిన వారి వివరాలు గోప్యంగా వుంచుతామని తెలిపారు.

నల్లతిమ్మాయపల్లెలో వైఎస్సార్ కంటి వెలుగు

విశాలాంధ్ర-నందలూరు : మండలంలోని నల్లతిమ్మయపల్లి గ్రామ సచివాలయం బుధవారం వైస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఎంతోమందికి దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా కంటి చూపును పొందుతున్నారన్నారు. పంచాయితీ నందు చూపు సమస్యలున్నవారు వైఎస్సార్ కంటి వెలుగు నందు పరీక్షలు చేయించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్య ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జేడీ

విశాలాంధ్ర -రామాపురం : మండలంలోని నీలకంఠరావు పేట. గువ్వలచెరువు. పశువైద్య ఆసుపత్రులను బుధవారం అన్నమయ్య జిల్లా పశువైద్యాధికారి జాయింట్ డైరెక్టర్ గుణశేఖర్ పిల్లే ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని రావుపేట పశువైద్య కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశువులకు సంబంధించి వైఎస్ఆర్ బీమా కొద్దిపాటిగా ప్రభుత్వం మార్పులు చేసిందన్నారు. జగనన్న పాల విలువ భవన నిర్మాణాలను పరిశీలించామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఐదు పాల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేశామన్నరు. అందులో రామాపురం. నూలివీడు. బురకాయల కోట. వెల్లిగల్లు. సిద్దవరం. గ్రామాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ పాల కేంద్రం నిర్మాణాల కోసం ఒక్కొక్కరికి రూ 1,90 లక్షలతో భవనాలను నిర్మి స్తున్నట్లు తెలిపారు. ఈ భవనాల నిర్మాణాలు ఈనెల ఆఖరిలోపు పూర్తి చేస్తామన్నారు. మేకలకు గొర్రెలకు సంబంధించి సామాజిక నత్తల నివారణ మందులు 21 లక్షల గొర్రెలు మేకలకు నత్తల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. పశువులు కలిగిన రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పొందిన లబ్ధిదారులకు బ్యాంకు నుంచి రూ 1,60 లక్షలు రూపాయలు రుణం ఇస్తానన్నారు. పశు గ్రాసం కింద రైతులకు 75శాతంతో సబ్సిడీతో 370 టన్నులు గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారులు ప్రవీణ్ కుమార్, సరోజ, కీర్తన, విష్ణువర్ధన్ రెడ్డి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియు క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రామసముద్రం: మండల కేంద్రమైన రామసముద్రం స్త్రీ శక్తి భవన్లో బుధవారం ఎస్టియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారిని హేమలత స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకు ముందుండి పరిష్కరించడంలో ఎస్టీయూ తనదైన ముద్ర వేసుకుందని కొనియాడారు. మండలంలోని ఉపాధ్యాయులు తమ సమస్యలు ఎస్ టి యూనియన్ ద్వారా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆయుబ్ ఖాన్, రమాదేవి, మురళి , శంకర పాల్గొన్నారు.

ఏవోగా పదోన్నతి పొందిన గుజ్జాల రాజకుమారి

విశాలాంధ్ర- రామాపురం : రామాపురం రైతు భరోసా కేంద్రంలో ఏఈఓగా పనిచేస్తున్న గుజ్జాల రాజకుమారికి పదోన్నతి పై రాజంపేటకు బుధవారం ప్రభుత్వం నుంచి ఉత్తరలో జారీ అయినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొదటిగా తాను ప్రభుత్వ ఉద్యోగంలో 2011 జూలైలో వల్లూరు మండలం వ్యవసాయ ఆఫీసులో కార్యాలయం నందు ఏఈఓగా నియమితులయ్యానని అనంతరం 2022 అక్టోబర్ నెలలో రామాపురం రైతు భరోసా కేంద్రానికి బదిలీ అయినట్లు ఆమె తెలిపారు. బుధవారం నుంచి వ్యవసాయ అధికారిగా ప్రభుత్వం నుంచి పదోన్నతి ఉత్తర్వులు జారీ అయినట్లు ఆమె తెలిపారు.

జిల్లా స్థాయి కబ్బడి ఛాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణ పరిధిలోని ఐ కె పాఠశాల నందు యూత్ ఐకాన్ ఆర్గనైజర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో డీఈఓ రాఘవరెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్-2023 పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అయిన అన్నారు. ఇలాంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరసన నిర్వహిస్తున్నటువంటి యూత్ ఐకాన్ వినయ్ కుమార్ నీ అభినందించారు . ప్రోగ్రామ్ ఆర్గనైజర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ జనవరి 30,31 ఫిబ్రవరి 1వ తేదీన 62814 53550 ఐ కె ఒలంపియాడ్ పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు అన్నారు . ఈ కార్యక్రమ లో జిల్లా లో అన్ని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చని తెలిపారు . పాల్గొనేవారు రిజిస్టర్ చేసుకోవాలి అంటే 6281453550 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ కబడి ఛాంపియన్ షిప్ 2023 కి సంబంధించి నేటి నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని రిజిస్ట్రేషన్, ఎంట్రీ ఫీజు లాంటివి లేదని అన్నారు ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అలానే ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడానికి ముందుకు వొచ్చిన ఐ కే పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, ఐ.కె పాఠశాల కరెస్పాండెంట్ ఇషాక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.